# 4

# ధర్మశాస్త్రం క్రింద ఆరాధన, 2

## (సొలొమోనునుండి మలాకీవరకు)

వారు యితర దేవతలను కలిగియుండకూడదనియు; ప్రతిమలను చేసికొని వాటికి నమస్కరింపకూడదనియు దేవుడు ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధన తెలిపింది (ద్వితీయోపదేశకాండము 4:15–18; 5:7–9). అబ్రాహాము, ఇస్సాకు, యాకోబను పితరులు విగ్రహారాధికులుగా చిత్రింపబడలేదు. ఐగుప్తులో దాసులుగా చేయబడియుండగా, వారి సంతతివారు విగ్రహారాధనలో దిగియుండవచ్చు. అహరోనుచే చేయబడిన బంగారు దూడను మోషే సీనాయి పర్వతం మీద ఉండగా వారు ఆరాధించారు (నిర్గమకాండము 32:4). దీని తరువాత, అరణ్య ప్రయాణంలో ఉండగా ఇశ్రాయేలీయులలో కనీసం కొందరు విగ్రహారాధన చేశారు (ఆమోసు 5:25, 26; 1 సమూయేలు 8:8), యెహోషువ నాయకత్వము క్రింద యిది జరిగింది (యెహోషువ 24:20, 23). న్యాయాధిపతుల కాలంలో విగ్రహారాధకులైరి (న్యాయాధిపతులు 2:11–19; 3:19; 10:6; 17:4, 5). తమ అన్యదేవతలను పారవేయుడని సమూయేలు ఇశ్రాయేలును అడిగాడు (1 సమూయేలు 7:3). కనానులో ప్రవేశించిన తరువాత ఇశ్రాయేలు మధ్య విగ్రహారాధన త్వరగా విస్తరించినట్టు కనిపించింది.

సొలొమోను ఏలుబడి అంతమందు, మన దేవుని ఆరాధనకు విగ్రహాలను చేర్చమని అతని భార్యలు ప్రభావితం చేసారు (1 రాజులు 11:3–5). ఉత్తర రాజ్యపు రాజైన యరోబాము ఆరాధనకై రెండు దూడలను చేసాడు. వారు దక్షిణ రాజ్యమునకు వెళ్లి యూదాతో ఏకమౌతారేమో అనే భయముతో దాని అరికట్టడానికి అతడీపని చేశాడు (1 రాజులు 12:26–33) (దక్షిణ రాజ్యము) దావీదు సంతతివారిచే ఏలబడుతుంది. దీని తరువాత ఇశ్రాయేలులో విగ్రహారాధన ప్రాధాన్యత చేకూర్చుకొంది. కొద్ది సంవత్సరాల తరువాత అది యూదాలో కూడ విస్తృతంగా ఆచరించబడింది. విగ్రహాలను ఖండించి, ధర్మశాస్త్ర ప్రకారము నిజ దేవుని ఆరాధించేలా ప్రజలను వెనుకకు పిలువడానికి దేవుడు ప్రవక్తలను లేపాడు.

### పెద్ద ప్రవక్తలు, ఆరాధన

యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు, మరియు దానియేలు పెద్ద ప్రవక్తలుగా వర్గీకరింపబడ్డారు – ఎందుకంటె చిన్న ప్రవక్తలు అని పిలువబడేవారికంటే వారి రచనలు పెద్దవి. వారు యూదాకు బబులోను చెర చుట్టు ప్రక్కల కాలంలో ప్రవచించారు.

యెషయా. పెద్ద ప్రవక్తలలో మొదటివాడు యెషయా. దేవుని ఆరాధించుటకు చేసిన

ప్రయాసలన్నీ పాప జీవితము అనంగీకారముగా చేసింది అని అతడు ఉపదేశించాడు. తనవైపు మళ్లింపబడిన ఆరాధన దిద్దబడటం మాత్రమే కాకుండ నీతి జీవితంతో కూడ సమర్పింపబడాలనే దేవుని కోరికను అతడు వ్యక్తపరచాడు. పరిశుద్ధత లేకుండ చేసే ఆరాధన పట్ల దేవుని విచారము దేవుడు నాశనము చేసిన దుష్ట పట్టణాలతో ఇశ్రాయేలును పోల్చిన బలీయమైన భాషను యెషయా ఉపయోగించాడు (యెషయా 1:10 చూడు). వారి ఆరాధనా ప్రయాసలను గూర్చి అతడిలా వ్రాశాడు,

> వాటిని సహింపలేక విసికియున్నాను.
> మీరు మీ చేతులు చాపునప్పుడు మిమ్మును చూడక
> నా కన్నులు కప్పుకొందును;
> మీరు బహుగా ప్రార్థన చేసినను నేను వినను.
> మీ చేతులు రక్తముతో నిండియున్నవి
> (యెషయా 1:14సి, 15).

నీతిమంతుల అర్పణలయందు దేవుడానందించాడు (యెషయా 56:7). కీడు చేయుట మాని మంచితనము న్యాయము అనుసరించుతూ అవసరతలో నున్నవారికి సహాయము చేయుడని ఆయన తన ప్రజలను కోరాడు (యెషయా 1:16, 17). బలిని, సమాజ కూడికలను, పరిశుద్ధ దినాచారమును ఆయన కోరలేదని దేవుడు చెప్పలేదు. ఆరాధించుటలో ప్రజలు ఉపయోగించే పద్ధతులు, రూపాలు సరియైనవే. అయినా, వారి ఆరాధన అనంగీకారం. ఎందుకంటే, ఆరాధకుల యొక్క దుష్ట నడవడిని బట్టి అంగీకరించబడలేదు. సరిగా జీవించేవారినీ, సరియైన ఆరాధన విధానమునూ దేవుడు కోరుతున్నాడు. మన పాప జీవితాలవలన మన ఆరాధనను దేవుడు నిరాకరించవచ్చు.

దేవ దర్శనమునకు యెషయా యొక్క స్పందన దేవుని ప్రసన్నత యొక్క భక్తిని రేపే భయాన్ని ఎరిగేలా మనకు సహాయపడుతుంది. అందునుబట్టి మనం ఆరాధించేటప్పుడు అత్యధికమైన గౌరవాన్ని కనుపరచేలా చేస్తుంది (యెషయా 6:1–7). దేవుని యొక్క మహిమను, గొప్పతనాన్ని దానితో పాటు దేవుని పరిశుద్ధతతో తన సొంత పాప భూయిష్టతను పోల్చుకొని తన స్థితిని యెషయా గుర్తించేలా చేసింది.

ఇశ్రాయేలు శత్రువుల నాశనము సమీపించిన దానివైపు చూచి, యెషయా దేవునికి కృతజ్ఞత వ్యక్తపరచాడు. జనులు ఆయన సహాయము చూచి ఆయనను మహిమపరచారు (యెషయా 25:1–4). దేవుని విమోచన కొరకు కనిపెట్టినవారు ఆయన రక్షణయందు ఆనందిస్తారు (యెషయా 25:6–9) మరియు వారు స్తుతి గీతంతో ఉల్లసిస్తారు (యెషయా 26:1–4). ఏదియెలాగున్నా, వారు దేవుని ఎక్కడ స్తుతించారో రమ్యమైన ఆ దేవాలయపు నాశనము పట్ల వారు విలపించారు (యెషయా 64:10).

కేవలము ముఖ స్తుతివలన గాని లేక మానవ పారంపర్యాల ప్రకారము ఆరాధించడం గాని దేవుడు అంగీకరించడని యెషయా బయలుపరచాడు. తనకు దూరముగానున్న హృదయాల ఆరాధనను కూడ ఆయన లక్ష్యపెట్టడు (యెషయా 29:13).

దేవుని మహత్తర కార్యములకు ప్రత్యుత్తరముగా ఆరాధన పొర్లి వస్తుందని ప్రవక్త చెప్పాడు (యెషయా 43:19–21; 61:10, 11; 65:18, 19; 66:10–14).

యెహోవాను స్తుతించుడని అతడు ఇశ్రాయేలును హెచ్చరించాడు (యెషయా 52:7-10) మరియు తన ప్రజల కొరకు ఆయన చేసిన గొప్ప కార్యములను బట్టి ఆయనను కీర్తించుడని తెలిపాడు (యెషయా 42:10-13). క్రీస్తు రాక యొక్క సంతోషముతో ఆలాటి స్తుతి యివ్వవలసియుంది (యెషయా 61:1-3). యేసు ఈ లేఖన భాగాన్ని కోట్ చేసి, లూకా 4:18-21లో దీనిని తనకు వర్తింపజేసుకొన్నారు. దేవునికి సమర్పించు ఘనత కొనసాగింపబడునది అని, ప్రతి అమావాస్యనుండి అమావాస్యకును, ప్రతి సబ్బాతునుండి సబ్బాతునకును దేవుని ఘనపరచు సమయం వస్తుందని యెషయా ప్రవచించాడు (యెషయా 66:22, 23).

*యిర్మీయా.* దేవుని ఆరాధనను గూర్చి యిర్మీయా ఎక్కువ చెప్పక పోగా, విగ్రహారాధనకు వ్యతిరేకముగా బహుగా చెప్పాడు. యూదా ఇశ్రాయేలువలె మారి, ఆయనను విసర్జించి విగ్రహములను సేవించి దేవునికి కోపము పుట్టించినట్లు అతడు తెలిపాడు (యిర్మీయా 5:19; 16:11; 18:15; 19:4, 5), వారి విగ్రహములెన్నో వారి పట్టణములు అన్ని ఉన్నాయి (యిర్మీయా 2:28; 11:10-13). అన్ని దేవతలు ఉన్నందు వలన వారి చుట్టునున్న అన్య దేశముల విగ్రహారాధనను వారు అనుకరిస్తున్నారు (యిర్మీయా 8:19; 18:15). దీనివలన వారు దేవునికి ఆయాసము కలిగిస్తున్నారు (యిర్మీయా 7:18). ఇందునుబట్టి, "ఏ దేశమైనను తాను దేవతలను మార్చినదా ... ?" అనే అసంభవమైనట్టు కనిపించే ప్రశ్నను అడిగాడు (యిర్మీయా 2:11ఎ). అయితే వారు తన స్వనాశనమునకు బయలు పేరిట ప్రమాణము చేయ నేర్చుకొన్నారు (యిర్మీయా 7:6; 12:16, 17). సమస్తాన్ని దేవుడు సృజించినందున విగ్రహములను చేసికొని వాటిని ఆరాధించువానికి "తెలివిలేదు, పశుప్రాయుడు" (యిర్మీయా 10:11-15).

దేవునితో నిజమైన సంబంధం మానవ బలమును, జ్ఞానమును లేక తెలివిని ఆధారం చేసికొని ఉండదు, కాని దేవుని ఎరిగి ఆయనను గ్రహించడంలో ఉంది (యిర్మీయా 9:23, 24). నిజమైన ఆరాధన అంతటికి యిదే ఆధారమైయుండాలి. దేవుడు తన ప్రజల యొక్క అదృష్టాలను పునరుద్ధరించినప్పుడు యిర్మీయా భవిష్యత్తుకు ఎదురు చూస్తున్నాడు. దేవుని యొక్క మంచి తనమును బట్టి వారు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తారని అతడు చెప్పాడు (యిర్మీయా 33:11). దేవుడు ఎవరైయున్నారో ఆయన దీవెనలు ఎట్టివో గ్రహించుటవలన కూడ ఆయనను ఆరాధించుటకు మనకు బుద్ధి పుట్టిస్తాయ్.

*యెహెజ్కేలు.* మోషేవలెను (నిర్గమకాండము 3:4-6), యెషయావలెను (యెషయా 6:1-5), యెహెజ్కేలు కూడ దేవుని ప్రసన్నతలో ఉన్నట్టు గ్రహించినప్పుడు భయాన్ని ప్రదర్శించాడు (యెహెజ్కేలు 1:28). దేవుని ప్రసన్నత భయాన్ని పుట్టించేది, భక్తిని పుట్టించేదైయుండాలి.

ఇతర ప్రవక్తలవలె యెహెజ్కేలు విగ్రహారాధనను ఖండించాడు. వాటినిబట్టి (యెరూషలేమునకు) నాశనము వస్తుందని కూడ అతడు పలికాడు (యెహెజ్కేలు 6:4-7; 7:20-27). అయితే యెహోవా మందిరములోనికే తన విగ్రహాలను యూదా తెచ్చింది (యెహెజ్కేలు 5:11; 23:38, 39). వారి అబద్ధ దేవతలను దాదాపుగా తలంచే ప్రతి స్థలములోను నిలిపారు మరియు వారి పిల్లలను వాటికి బలి యిచ్చారు (యెహెజ్కేలు

16:17-25). దేవాలయపు ద్వారమునొద్ద, స్త్రీలు విగ్రహారాధనలో మునిగి తమ్మూజు దేవతనొద్ద విలపిస్తున్నారు (యెహెజ్కేలు 8:14). గర్భాలయములోని పురుషులు సూర్యుని ఆరాధిస్తున్నారు (యెహెజ్కేలు 8:16). తమ జీవితాల్లో విగ్రహాలు ఎంతగా భాగస్వామ్య మయ్యాయంటే, తమ హృదయాలలోనికే వాటిని తెచ్చుకొన్నట్లు వర్ణించబడింది (యెహెజ్కేలు 14:3-7). వారు ఆరాధించిన విగ్రహముల చుట్టు విగ్రహారాధనకు శిక్షగా రాలిపోయిన దేహాలను వారు చూచినప్పుడు యెహోవాయే దేవుడని జనులు తెలిసి కొంటారని యెహెజ్కేలు వారిని హెచ్చరించాడు (యెహెజ్కేలు 6:6, 13; 36:38).

వారి విగ్రహారాధన యొక్క దుష్టత్వం దేవాలయములోనుండి దేవుని మహిమ వెళ్లిపోయేలా చేసింది (యెహెజ్కేలు 10:18). వారి జీవితాలు ఎలాగుండాలో అలాగుండనప్పుడు లౌకికమైన విగ్రహాలు ఆయన స్థానములోనికి వచ్చినప్పుడు లేదా ఆయనకు అంగీకారము కాని మార్గాల్లో మనం ఆరాధించినప్పుడు దేవుడు మనలోనుంచి కూడ వెళ్లవచ్చు. దీనికి ఉదాహరణలు సంసోను, సౌలులు; ఆయన చిత్తాన్ని వారు ఉల్లంఘించినందున దేవుడు వారిని విడిచిపోయాడు (న్యాయాధిపతులు 16:20; 1 సమూయేలు 16:14).

దానియేలు. రాజైన నెబుకద్నెజరు యొక్క కలను దానియేలు వివరించినప్పుడు ఈ తీర్మానానికి వచ్చి చేరుకున్నాడు: "నీ దేవుడు దేవతలకు దేవుడును రాజులకు ప్రభువును మర్మములు బయలుపరచువాడునైయున్నాడు" (దానియేలు 2:47బి).

దానియేలు స్నేహితులైన - షద్రకు, మేషాకు, మరియు అబేద్నెగో - నిశ్చయముగా మరణాన్ని ఎదుర్కొన్నట్టు కన్పించినప్పుడు, రాజైన నెబుకద్నెజరుచే నిర్మింపబడిన మహా గొప్ప ప్రతిమను ఆరాధించుటకు, దానియెదుట సాగిలపడుటకు వారు నిరాకరించారు. ఇందును బట్టి వారు అగ్నిగుండములో పడవేయబడ్డారు. ఆ అగ్నినుండి వారు కాపాడబడుట అతడు చూచినప్పుడు రాజు దేవుని స్తుతించాడు, "ఇవ్విధముగ రక్షించుటకు సమర్థుడగు దేవుడు గాక మరి ఏ దేవుడును లేడు" (దానియేలు 3:29బి).

ఈ సూచక క్రియలను, అద్భుతములను బట్టి నెబుకద్నెజరు దేవుని గూర్చి ఈ తీర్మానాన్ని యిచ్చాడు,

> ఆయన సూచక క్రియలు ఎంతో బ్రహ్మాండమైనవి;
> ఆయన అద్భుతములు ఎంతో ఘనమైనవి.
> ఆయన రాజ్యము శాశ్వత రాజ్యము;
> ఆయన ఆధిపత్యము తరతరములు నిలుచుచున్నది
> (దానియేలు 4:3).

ఇతర సందర్భంలో దేవుని శక్తిని చూచిన తరువాత రాజు ఈలాటి ప్రతిపాదనలనే చేసాడు (దానియేలు 4:34బి, 35; 6:26బి-27ఎ). గతంలో దేవుడు ఏమి చేసాడో, ప్రస్తుతంలో ఏమి చేస్తున్నాడో, భవిష్యత్తులో ఏమి చేయబోతాడో మనం గ్రహించినప్పుడు మనము కూడ ఆలాగే స్తుతితో బదులు యివ్వాలి.

## చిన్న ప్రవక్తలు, ఆరాధన

చిన్న ప్రవక్తల భారము ఎక్కువ పెద్ద ప్రవక్తల వంటిదే - పాపమునుండియు, విగ్రహములనుండియు మరలి దేవునివైపుకు తిరిగి ఆయనను సేవించుడని ప్రజలను హెచ్చరించుటయే. వారి సమస్యను చర్చిస్తున్నప్పుడు వారు దేవుని ఆరాధనకు సంబంధించి తగిన ప్రతిపాదనలు చేశారు.

ఇశ్రాయేలు యొక్క విగ్రహారాధనను అంతమొందించి బయలు ఆరాధన కొరకు దేవుడు వారిని శిక్షించెనని హోషేయ వ్రాశాడు (హోషేయ 2:9-13; 4:12-14; 13:1-3). జెఫన్యా అదే సందేశాన్ని తిరిగి చెప్పాడు (జెఫన్యా 1:4-18).

బలులు అర్పించడం, దశమ భాగాలు యివ్వడం వల్ల ప్రజలు దేవునికి అంగీకారం కాబోరని ఆమోసు హెచ్చరించాడు (ఆమోసు 4:4-11). నీతి న్యాయములు లేని కారణాన వారి ఆరాధన అడ్డగింపబడింది. దేవుడు ఆమోసు ద్వారా ఈ క్రింది ప్రకటన చేశాడు:

> మీ పండుగ దినములను నేను అసహ్యించుకొనుచున్నాను,
> వాటిని నీచముగా ఎంచుచున్నాను.
> మీ వ్రత దినములలో కలుగు వాసనను నేను ఆఘ్రాణింపనొల్లను,
> నాకు దహన బలులను నైవేద్యములను మీరర్పించినను
> నేను వాటిని అంగీకరింపను.
> సమాధాన బలులుగా మీరర్పించు క్రొవ్విన పశువులను నేను చూడను.
> మీ పాటల ధ్వని నాయొద్దనుండి తొలగనియ్యుడి;
> మీ స్వరమండలముల నాదము వినుట నాకు మనస్సు లేదు.
> నీళ్లు పారినట్లుగా న్యాయము జరుగనియ్యుడి
> గొప్ప ప్రవాహమువలె నీతిని ప్రవహింపనియ్యుడి
> (ఆమోసు 5:21-24).

మీకా అదే సత్యాన్ని ప్రతిధ్వనించాడు:

> ఏమి తీసికొని వచ్చి నేను యెహోవాను దర్శింతును?
> ఏమి తీసికొని వచ్చి మహోన్నతుడైన దేవుని సన్నిధిని నమస్కారము చేతును?
> దహనబలులను ఏడాది దూడలను అర్పించి దర్శింతునా?
> వేలకొలది పొట్టేళ్లను వేలాది నదులంత విస్తారమైన తైలమును
> ఆయనకు సంతోషము కలుగజేయునా?
> నా అతిక్రమమునకై నా జ్యేష్ఠపుత్రుని నేనిత్తునా?
> నా పాపపరిహారమునకై నా గర్భ ఫలమును నేనిత్తునా?
> మనుష్యుడా, యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది;
> న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు,
> దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు,
> ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు
> (మీకా 6:6-8).

దేవుడు తన ప్రజలను పవిత్రపరచుననియు; అప్పుడు వారి అర్పణలు ఆయనకు అంగీకారమైయుంటాయనియు మలాకీ ప్రవచించాడు (మలాకీ 3:3). పనికిమాలిన

అర్పణలను తెచ్చుటవలన ఆయన నామము అగౌరవపరచబడుతుంది. గనుక వారి ఆరాధన అంగీకారము కాదని అతడు ఇశ్రాయేలీయులకు తెలిపాడు (మలాకీ 1:12). విలువలేని కానుకలతో దేవుడు ఆనందించడు. యిష్టపూర్వకము కాని మన సేవను ఆయన స్వీకరించడు. సంతోషకరమైన, యిష్టపూర్వకమైన హృదయంతో ఆయన సేవింప కోరుతాడు.

## సంగ్రహం

అబ్రాహాము ఇస్సాకు యాకోబుల సంతతివారిచే ఆచరింపబడిన విగ్రహారాధనను ప్రవక్తలు ఖండించారు. దేవుని ప్రజల యొక్క పాపం వారి ఆరాధనను ఆయన నిరాకరించేలా చేసిందని దేవుడు వారి ద్వారా ప్రకటించాడు. దేవుడు అర్పణలు, బలులు మాత్రమే కోరడం లేదు, గాని ఆయనను గౌరవించి ఆయన ఆజ్ఞల ప్రకారము జీవించే హృదయాలను కూడ కోరుతున్నాడు. నేడును అదే సత్యమైయుంది.

నీతి మన గురిగాను, మంచితనం మన జీవిత విధానంగాను, దేవునితో నడచుట మన ప్రయాసగాను మనం చేసికోవాలి. ఆయనను గౌరవించి లోబడినట్లయితేనే దేవుడు మన ఆరాధనను అంగీకరిస్తాడు.